www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 మే 2025
5
వైఎస్ఆర్



జవహర్‌లాల్ నెహ్రూకు నివాళి

ప్రజాశక్తి - కడప : మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రు 61వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు పండిట్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ మాట్లాడుతూ నెహ్రు ప్రజాస్వామ్య విలువలు, శాస్త్రీయ అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం అందించిన సేవలు ఈ దేశానికి అమూల్యమైనవని గుర్తు చేశారు. ఆయన ఆలోచనలు ఈనాటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. డిసిసి ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, మైనార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్‌బాష, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పి.డి. సంజయ్ కాంత, కె.కె.జిల్లా ఉపాధ్యక్షులు ఫైరోజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

మహానాడుకు హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అభివాదం తెలుపుతున్న లోకేష్, చంద్రబాబు



ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

- ప్రతినిధుల సభతో మహానాడు ప్రారంభం
- పసుపు మయమైన కడప నగరం
- మార్మోగిన డప్పు, సంగీత వాయిద్యాలు
- అలరించిన పాటలు, నృత్య ప్రదర్శనలు
- ఆద్యంతం ఆసక్తిగా నేతల ప్రసంగాలు
- అనుకూలించిన వాతావరణం



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



టిడిపి జెండా ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప నగరం పసుపుజెండాల రెపరెపలతో పసుపుమయమైంది. రహదారులు మొదలుకుని బ్రిడ్జిలు, కూడళ్ల వరకు ఎక్కడ చూసినా పసుపు జెండాలు రెపరెపలాడాయి. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబుల పేర్ల నినాదాలతో మార్మోగి పోయాయి. కళాకారుల పాటలు, బాలబాలికల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డప్పుల వాయిద్యాలు, యువకుల కేరింతలు, మహిళలు పసుపు దుస్తులు ధరించి ఉల్లాసంగా కదిలి వచ్చారు. వందలాది మంది వాలంటీర్ల పర్యవేక్షణలో టిడిపి జెండాలను చేత పట్టుకుని మహిళలు ప్రదర్శనగా నడుచుకుంటూ వచ్చిన తీరు అద్యంతం ఆకట్టుకుంది. మహానాడు సభనుద్దేశించిన చేసిన నేతల ప్రసంగాలు ఉత్తేజ పరిచాయి. చైతన్య స్ఫూర్తితో అత్యంత ఉత్సాహపూరితంగా మంగళవారం టిడిపి 44వ మహానాడు కార్యక్రమం ప్రారంభమైంది.

కడప నగర శివారులోని పబ్బాపురం సమీపంలో మహానాడు కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. మహానాడుకు ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించారు తొలిరోజు ప్రతినిధుల సభతో మొదలుకుని బుధవారం పార్టీ సంస్థాగత నిర్మాణం, గురువారం మధ్యాహ్నం అనంతరం ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభతో ముగియనుంది. కోట్లాది రూపాయల వ్యయంతో భారీ తెలుపు, పసుపు రంగుల షెట్టర్లను ఆకట్టుకునే విధంగా నిర్మించారు. టిడిపి జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, ఎపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బక్కెన నరసింహులతోపాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో పసుపుదండును తలపించింది.

అనుకూలించిన వాతావరణం : మూడ్రోజులుగా సాయంత్రం పూట సన్నని జల్లులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సభావేదిక ప్రాంగణమంతా బురదమ యంగా మారింది. కానీ మహానాడు తొలిరోజు ఉదయం నుంచి సా యం త్రం వరకు చల్లని వాతావరణంతో ఆలరించింది. దీంతో మహానాడుకు హాజరైన కార్యకర్తలు, నాయకులు చల్లని వాతావరణంలో సేద తీరినట్లు కనిపించింది.

కుప్పకూలిన హోర్డింగులు, స్వాగతం బోర్డులు

కడప : మహానాడు సభా ప్రాంగణంలోకి వెళ్లేందుకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు సభ ప్రారంభం కాకముందే గాలికి పడిపోయాయి. అప్రమత్తమైన పోలీసులు, ప్రజలు ఆ ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.



గాలివానకు పడిపోయిన హోర్డింగ్, బ్యానర్లు



మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



వేదికపై ప్రతినిధులు

చేనేత సొబగులు : మహానాడు ప్రాంగణంలోనూ నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా చేనేత స్టాళ్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నేతన్నలు 11 స్టాళ్లను మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రూ.10 వేల విలువ చేసే చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. తనతో పాటు వచ్చిన అనుచరులతోనూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించారు. అక్కడే డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఫుడ్, ఇతర స్టాళ్లను పరిశీలించారు.

పార్కింగ్ స్థలం పరిశీలన : రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పట్టణంలోని రింగ్ రోడ్డు సర్కిల్, ఆర్‌టిఒ కార్యాలయ సమీపంలో సహచర మంత్రులు, ఎస్‌పి కలిసి వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌కు సంబంధించి ఆర్‌టిఒ అధికారులు, సిబ్బంది సహకరించాలని మంత్రి సూచించారు.



మహానాడు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్

ఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్

కడప అర్బన్ : మహానాడులో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, లోకేష్ రాజకీయ ప్రస్థానం, కార్యక్రమాలతో రూపొందించిన ఫొటో ఎగ్జిబిషన్ నాయకులను కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎన్‌టిఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారు, ప్రజలతో ఎలా మమేకమయ్యారు, రాజకీయ ప్రసంగాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్‌లో డిజిటలైజేడ్ టెక్నాలజీతో ఎల్‌ఇడి స్క్రీన్‌లపైన ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ తోపాటు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫొటో ఎగ్జిబిషన్ ప్రాంగణం నాయకులు, కార్యకర్తలతో కిటకిటలాడింది.



సిఎం నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న శ్రీనివాసరెడ్డి

రక్తదానం చేసిన శ్రీనివాసరెడ్డి : ఎన్టీఆర్ రక్తదాన క్యాంపులో మొట్ట మొదటి రక్తదాతగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి రక్తదానం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రక్తదాతగా గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు.

వేలాదికి మందికి భోజన సదుపాయాలు : మహానాడును పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వేలాది మంది నాయకులకు, కార్యకర్తలకు కడప, అన్నమయ్య జిల్లాల శివారు ప్రాంతాలలో భోజన సదుపాయాలు కల్పించారు. ప్రాంగణంలో ఉన్నవారికి నీరు, మజ్జిగతో పాటు భోజనాలన సౌకర్యాలు కల్పించారు. విజయవాడ నుంచి ప్రత్యేకంగా వంటకాలు చేసేందుకు మాస్టర్లు, వారి బందం హాజరయ్యారు. ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు నాయకులు పర్యవేక్షించారు.

కడప 'ఉక్కు'కు శ్రీకారం

- 15 రోజుల్లో పనులు ప్రారంభం
- మీడియా చిట్‌చాట్‌లో నారా లోకేష్



మాట్లాడుత్ను లోకేష్

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ పనులకు శ్రీకారం చుడతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళవారం తొలిరోజు ప్రతినిధుల సభ భోజనానంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పారు. రాష్ట్రం నుంచి జిందాల్, అల్ట్రాటెక్ పరిశ్రమలు తరలిపోతున్నాయనే ప్రశ్నకు స్పందించారు. కడప జిల్లా నుంచి ఉక్కు పరిశ్రమ ఎక్కడికీ పోలేదని, 15 రోజుల వ్యవధిలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభమవుతాయని చెప్పడం గమనార్హం. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ సైతం ఎక్కడీ వెళ్లనివ్వబోమని, ఇది వైసిపి సర్కారు కాదని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైసిపి చేసిన దాడుల్లో తీవ్ర గాయాలపాలైన వారిలో కొందరికి గుర్తింపు లేని పదవులు ఇచ్చారనే ప్రశ్నకు స్పందించి రొటేషన్ ప్రకారం ఇస్తామని, అందరికీ ఒకేసారి ఇవ్వలేమని పేర్కొనడం గమనార్హం. పాఠశాల విద్యలో సంస్క రణల కారణంగా పాఠశాలలు మూతబడుతున్నాయనే ప్రశ్నకు స్పందించి ఒక్క పాఠశాలను మూసివేయబోమని సమాధానం చెప్పడం గమనార్హం.

నేడు డివైఎఫ్ఐ మోడల్ డిఎస్‌సి



సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బుధవారం మెగా మోడల్ డిఎస్‌సి నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా మోడల్ డిఎస్‌సి ప్రశ్నా పత్రం ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు నేతృత్వంలో తయారు చేసినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే డిఎస్‌సి పరీక్షకు మోడల్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్షలు కడపలో వెంకట సాయి కోచింగ్ సెంటర్, యుటిఎఫ్ ఆఫీస్, ప్రొద్దుటూరు సుజన్ కోచింగ్ సెంటర్, బద్వేల్ గౌతమ్ జూనియర్ కాలేజ్, జమ్మలమడుగు ఎస్‌వి డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని చెప్పారు. వివరాలకు 9912758 515, 9059414222 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. పరీక్ష కేవలం ఎస్‌జిటి అభ్యర్థులకు మాత్రమేనని, అభ్యర్థులు గమనించాలని కోరారు. పరీక్ష ఎంట్రీ ఫీజు రూ.50 చెల్లించి నమోదు చేసుకుని పరీక్ష రాయాలని తెలిపారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్, సాయి పాల్గొన్నారు.

పరీక్షను సద్వినియోగం చేసుకోండి

బద్వేలు : డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే డిఎస్‌సి మోడల్ పరీక్షను ఎస్‌జిటి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్, షరీఫ్, ఎస్.కె. ఆదిల్‌తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో చిన్ని మాట్లాడారు. ప్రశ్నా పత్రాన్ని ప్రముఖ విద్యా వేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు నేతృత్వంలో తయారు చేశారన్నారు. పట్టణంలోని గౌతమ్ జూనియర్ కళాశాలలో పరీక్ష ఉంటుందని, అభ్యర్థులు ఉదయం 9:30 గంటలకు పరీక్ష సెంటర్‌కు రావాలన్నారు పరీక్ష ఎగ్జామ్ ఫీజు రూ. 50 మాత్రమే చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలన్నారు. పరీక్ష కేవలం ఎస్‌జిటి అభ్యర్థులకు మాత్రమే అన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి
టిడిపి తోరణాలు కట్టడం హేయం



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి జిల్లా నాయకులు

ప్రజాశక్తి - కడప

కడప నగరంలో మహానాడు సందర్భంగా కీ.శే. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ తోరణాలు, జెండాలు కట్టడం హేయనీయమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పెద్ద పోస్టాఫీసు వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్ర నాథ్‌రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి .అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు మాట్లాడుతూ మహానాడు పేరుతో వైఎస్ఆర్‌తోపాటు మహనీయుల విగ్రహాలకు పసుపు జెండాలు కట్టడం తగదన్నారు. వైఎస్ఆర్ విగ్రహాలకు కట్టిన పసుపు జెండాలను తొలగించాలని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని, టిడిపి కవ్వింపు చర్యలకు దిగడం సరికాదన్న అన్నారు. చివరిగా నగరంలోని అన్ని వైఎస్ఆర్ విగ్రహాలతో పాటు అంబేద్కర్, గాంధీజీ వంటి మహనీయుల విగ్రహాలకు కట్టిన పసుపు తోరణాలు తొలగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో- ఆప్షన్స్ సభ్యులు, డివిజన్ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పారదర్శకంగా పాటించాలి



డిఇఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యాశాఖాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు రిజర్వేషన్లు పారదర్శకంగా పాటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల శివార్జున మాట్లాడుతూ ప్రధానో పాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో ఏయే క్యాడర్లో ఎంతమంది ఎస్సీ, ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ఉన్నారో బహిర్గత పరుస్తూ డిఇఒ వెబ్‌సైట్‌లో పొందు పరచాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలకు కూడా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అడేక్వసీని కూడా బహిర్గత పరచాలని తెలిపారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు రోస్టర్ కం మెరిట్ పద్ధతిలో ఇవ్వాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ బాబు, గంగరాజు, జిల్లా కార్యదర్శి కట్టా గంగాధర్ పాల్గొన్నారు.

'వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం?' పుస్తక ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ముద్రించిన 'వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం?' అనే పుస్తకాన్ని వక్ఫ్ పరిరక్షణ జెఎసి రాష్ట్ర కన్వీనర్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ముస్లిముల ఐక్యతను దెబ్బతీయడం కోసం అయోధ్య సమస్య, 370 రద్దు, త్రిబుల్ తలాక్, హిజాబ్ అంశాన్ని తీసుకురావటం వెనుకల ఒక మతత రాజకీయ పార్టీ చేస్తున్న కుట్ర తప్ప వేరేది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం పుస్తకాన్ని అత్యధికంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ఈ పుస్తకం వల్ల అన్ని వర్గాల ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. సమావేశంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర నాయకులు ఇషాక్ అలీ, మత గురువు అక్బర్ అలీ రసాది, వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్, నగర కన్వీనర్ మౌలానా జాకీర్ హుస్సేన్, కో- కన్వీనర్స్ షేక్.మక్బూల్ బాషా, బహుద్దిన్ హిధాయతుల్లా షబ్బీర్, ఆబిద్ హుస్సేన్, అబ్దుల్ సత్తార్, జాబీర్ అలీ ఖాన్, జిలాని, జమాయితే ఇస్లామిక్ హింద్ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా, నాయకులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి

ప్రజాశక్తి - కడప

ఆరోగ్య పరిరక్షణను పెంపొందించేందుకు దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని పలువురు యోగా శిక్షకులు పేర్కొన్నారు .మంగళవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని బి కోడూరు, బద్వేలు, గోపవరం, వీరపు నాయనపల్లి, పులివెందుల, బి మఠం, చెన్నూరు, దువ్వూరు, జమ్మలమడుగు, కమలాపురం, కాజీపేట, ముద్దనూరు, మైదుకూరు, పెద్దముడియం, సింహాద్రిపురం, వియన్ పల్లి, వేముల, ఒంటిమిట్ట, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించారు. ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగాపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త వీరేశలింగం పంతులు



కందుకూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

గొప్ప సంఘ సంస్కర్త కందూకూరి వీరేశలింగం పంతులు అని పలువురు పేర్కొన్నారు. పట్టణంలో మహనీయుల ఆశయాల సాధన సమితి,ఆవాజ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యాన కలియుగ వైతాళికులు, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 106వ వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ వీరేశలింగం పంతులు ఏప్రిల్ 16,1848 లో జన్మించి, 1919 మే 27 లో మరణించారని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించి రాజమండ్రి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి విద్యార్థులకు విద్యతో పాటు సంస్కర్త, సామాజిక బాధ్యతలను బోధించారన్నారు. శాస్త్రీయ ఆధారాలు లేనివన్నీ అద్దాన్ని నమ్మించాడు. స్త్రీల విద్యను, యువజన విద్య, వితంతు వివాహాలను ప్రోత్స హించి, బాల్య వివాహాలను, సతీస హగమనాన్ని వ్యతిరేకించారని పేర్కొన్నారు. 1961లో రాజ్యలక్ష్మిని వివాహం చేసుకొని తన సంఘ సేవా కార్యక్రమాల్లో భాగస్వా మ్యులను చేశారని,. తన ముఖ్యమైన రచనలైన అభాగ్యోపాఖ్యానం, సరస్వతీ నారద విలాసం, వేశ్యాప్రియ ప్రహసనంలాంటి అనేక రచనల ద్వార సమాజాన్ని చైతన్య పరచారని చెప్పారు. ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్ మాట్లాడుతూ వివేక వర్ధిని పత్రికను స్థాపించి సంఘ వ్యతిరేకుల, లంచగొండుల, దొంగ స్వా ముల గుట్టు బట్టబయలు చేశారు. వితంతు శరణాలయాలను స్థాపించి తన భార్యకు ఆ బాధ్యతలు అప్పగించారన్నారు. ఆయన జీవితం తరతరాల వారికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ బాష, జయరామి రెడ్డి, ఖాజా హుస్సేన్, దర్గా సలీం బాష, మహ్మద్ హుస్సేన్, ప్రభాస్ పాల్గొన్నారు.

వైఎస్ విగ్రహాలకు అనుమతులు ఉన్నాయా?

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ విగ్రహాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మహానాడు మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. మహానాడు తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా టిడిపి శ్రేణులు చేసుకునే పండుగ అన్నారు. 43 సంవత్సరాల తర్వాత కడపలో పసుపు పండగ నిర్వహించుకుంటూ ఉన్నామని, కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహాల వద్ద పసుపు తోరణాలు కట్టడం సహజమే అని తెలిపారు. ఈ అంశం వివాదం కాకూడదని టిడిపి జాతీయ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వైఎస్ విగ్రహాల వద్ద పసుపు తోరణాలు అడ్డంగా ఉంటే తొలగించాలని తమకు సూచించారని పేర్కొన్నారు. దీంతో క్రమశిక్షణ గల పార్టీగా పసుపు తోరణాలు తొలగించామని చెప్పారు. వైసిపి నాయకులు దాదాంతం చేస్తూ టిడిపి వారి ఇళ్ల వద్ద వైసిపి జెండాలు కడతామని చెప్పడం అవివేకమన్నారు. వైసిపి నాయకులు హద్దుల్లో ఉండాలని హెచ్చరించారు. వైసిపి జిల్లాగా ఉన్న పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని చెప్పారు. కడపకు ఎంతో చరిత్ర ఉందని ఈ పేరును తొలగించడం వైసిపి చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

వసతి గృహాన్ని మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాల కూడలిగా ఉన్న వేంపల్లెలో విద్యార్థుల కోసం కమ్యూనిటీ వసతి గృహాన్ని మంజూరు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం కడపలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామిని రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు వినతి పత్రాన్ని సమర్పించారు. వేంపల్లె గ్రామంలో పెండ్లిమర్రి, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లో పని చేస్తున్న ఉద్యోగులతోపాటు ఆయా మండలాల రైతులు, ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. వేంపల్లెలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలతోపాటు ప్రయివేటు జూనియర్ కళాశాలలున్నాయన్నారు. దూర ప్రాంతాల నుండి ప్రతి రోజూ విద్యార్థులు వస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. బాలికలకు, బాలురులకు వేర్వేరుగా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసేందుకు అనుమతినివ్వాలని కోరారు.

మహానాడుకు తరలివెళ్లిన నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట



మహానాడులో మండల నాయకులు

కడప నగరంలోని పబ్బాపురం వద్ద జరిగే మహానాడు కార్యక్రమానికి మంగళవారం మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. టిడిపి జెండాలు పట్టుకొని ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాలు వాహనాల్లో పెద్ద ఎత్తున పార్టీ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వెళ్లారు. మండల టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాముల యాదవ్, విద్యుత్ కాంట్రాక్టర్ మిడుతూరు యేసుపాదం, మైదుకూరు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్, వివిధ గ్రామాల నుంచి నాయకుల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.



యోగా ప్రయోగాలను చేయిస్తున్న అధ్యాపకులు

యోగాతోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంగ్ల అధ్యాపకులు రాధారామ్ యోగా ప్రాముఖ్యత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతి దినం తప్పనిసరిగా యోగా, మెడిటేషన్ అభ్యాసం వల్ల సంపూర్ణ ఆరోగ్య వంతులవుతారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి ఏదొక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా 30ఏళ్లకే గుండె సంబంధ, షుగర్, బిపి, స్థూలకాయం, సంతానలేమి వంటి సమస్యలతో హదయ సంబంధ వ్యాధులు, చక్కర వ్యాధి, బిపి, స్థూలకాయం, సంతానం కలగకపోవడం వంటి అనేక సమస్యలతో బాధపడుతున్నారని వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రాణాయామం, సూక్ష్మ వ్యాయామాలు, వివిధ యోగాసనాలను చేయిస్తూ వాటి లాభాలను, మెలకువలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, శివకృష్ణ, శివ, శ్రీవర్ధన్, చెంద్రాయుడు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేముల : ఎంపిడిఒ కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగులకు మంగళవారం యోగాపై అవగాహన కల్పించారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మండల పరిషత్ ఉద్యోగులకు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు 5 రోజులపాటు యోగాపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాధాకృష్ణవేణి తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి పద్మావతి, ఎపిఎం ఆంజనేయులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.



నెహ్రూ, కందుకూరి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

తొలి ప్రధాని నెహ్రూ నవభారత నిర్మాత

ప్రజాశక్తి - వేంపల్లె

స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గొప్ప దేశభక్తుడు, నవభారత నిర్మాత అని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతిని, కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు నివాళులర్పించారు.

ఖాజీపేట : భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక బస్టాండ్ కూడలిలో చరిత్రకారుడు ఇంతియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నెహ్రూ అత్యుత్తమ రచయితగా, చరిత్రకారుడిగా, రచయితగా భారత రాజకీయాల్లో రాణించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మాజీ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, షేక్ హాజీగౌస్, ఎస్టియు నాయకులు ఓబన్న, జోసెఫ్ పాల్గొన్నారు.

మాజీ మండల ఉపాధ్యక్షుడి మృతికి పలువురు నివాళులు

ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ సర్వర్ఖాన్పేటకు చెందిన మాజీ మండల ఉపాధ్యక్షుడు పూల మహబూబ్ పీరా (75) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ పీరా మృతతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎపిఎస్ఆర్టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు రెడ్యం చంద్రశేఖర్రెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, పుల్లూరు ఉప సర్పంచ్ పూల హాఫిజుల్లా, పూలగౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

పనిచేయని ఆధార్ కేంద్రాలు

చిన్నపిల్లలతో కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు - కిట్లు వచ్చినా రిజిస్ట్రేషన్ కాలేదంటున్న అధికారులు



వేంపల్లెలో ఆధార్ పని చేయలేదనే బోర్డును చూపిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామ సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ, మండలంలో ఏ ఒక్క గ్రామ సచివాలయంలో కూడా ఆధార్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయలేదు. ప్రజలు తమ ఆధార్ మార్పులు, చేర్పులతోపాటు చిన్న పిల్లల పేర్లను ఆధార్లో నమోదు చేసుకొనేందుకు గ్రామ సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు సెలవులు పూర్తి కావస్తుండడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. చంటి బిడ్డలను వేసుకొని ప్రయివేట్ ఆధార్ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. మీ సేవా కేంద్రానికి చెందిన ప్రయివేటు వ్యక్తి వేంపల్లెలో ఆధార్ సెంటర్ నడుపుతుండడంతో అక్కడ రద్దీ ఏర్పడుతోంది. రద్దీ ఎక్కువ కావడంతో ఆధార్లో మార్పులు చేసుకొనేందుకు ఆధార్ కేంద్రం వద్ద పనులు వదులుకుని పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రజల బాధలు తొలగుతాయని పలువురు సూచిస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు పెట్టక పోవడంతో ప్రజలకు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. సమయాన్ని ఎక్కువగా వృథా చేయాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు కిట్లు వచ్చినా ఇంత వరకు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు పని చేయడం లేదని బోర్డులు పెట్టారు. ఆధార్ కేంద్రం పని చేయడం లేదని బోర్డు పెట్టడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టకపోవడంతోనే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. ఆధార్ క్యాంపులు పెట్టి చిన్న పిల్లలకు పేర్లు నమోదు చేసుకొనేందుకు, ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేసేందుకు అవకాశం ఉండడంతో ఆధార్ సేవలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మండలంలోని కత్తులూరు సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం వద్దకు వేంపల్లె ప్రజలు పనులు మాని వెళితే అక్కడ ఆధార్ సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చినప్పటికీ ఏర్పాటు చేయడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శిస్తున్నారు. పాఠశాలలు తెరవక ముందే ఎక్కువ సంఖ్యలో వేంపల్లెలోని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగడంతోపాటు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని పలువురు అంటున్నారు. మే5 నుండి విడతల వారిగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఎక్కువగా పెట్టి ఆధార్ కార్డు సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అధికారులు పట్టించుకోవడం లేదని చింతల మడుగుపల్లెకు చెందిన అన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఆధార్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి అధికారులపై ఒత్తిడి పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రాలపై అధికారులు దృష్టి పెట్టాలి



అధికారులు కాలయాపన చేయకుండా గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా దృష్టి సారించాలి. గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రయివేటు ఆధార్ కేంద్రం వద్ద చంటి బిడ్డలను వేసుకొని ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను అధికారులు పట్టించుకోవాలి. నెల రోజులుగా 7వ గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రం పని చేయడం లేదని బోర్డు పెట్టారు. అధికారులను అడిగితే సాకులు చెబుతున్నారు. ఆధార్ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది.

- ముత్యాల ఆంజనేయులు, 17వ వార్డు మెంబరు

త్వరలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

వేంపల్లెలో ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు రెండు కిట్లు వచ్చాయి. అవి ఇంకా రిజిస్ట్రేషన్ కాలేదు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని గట్టి ప్రయత్నం చేస్తున్నాం. త్వరలో అన్ని కేంద్రాలను వేంపల్లెలోనే ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తాం. ఆధార్ కేంద్రాలు ఏర్పాటుపైనే దృష్టి పెట్టాం. **- కుల్లాయమ్మ, ఎంపిడిఒ, వేంపల్లె**

పచ్చ తోరణాలు, జెండాలు తొలగించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పులివెందుల ప్రాంతంలో విచ్చలవిడిగా పచ్చ జెండాలు, తోరణాలు కడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలకు తెరలేపుతూ తెలుగుదేశం పార్టీ పసుపు తోరణాలు, జెండాలు ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల వైఎస్ఆర్ విగ్రహాలు కనిపించకుండా చేశారన్నారు. పులివెందుల ప్రజల, వైఎస్ఆర్ అభిమానులు, వైసిపి శ్రేణుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ దుశ్చర్యల వల్ల ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారని పేర్కొన్నారు, పులివెందుల ప్రాంతంలో వైఎస్ఆర్ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలు, తోరణాలను వెంటనే తొలగించాలని ఫిర్యాదు చేశారు. ఆ మేరకు వారు డిఎస్పి, మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ చైర్మన్ రసూల్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి సీనియర్ నాయకులు కోడి రమణ, నాయకులు హరి, జహీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.



మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

మహానాడుతో కడపను అవమానించడమే..!



మాట్లాడుతున్న పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కూటమి ప్రభుత్వం కడప అభివృద్ధిపై కక్ష కట్టి ఒక్క పైసా నిధులు విడుదల చేయకుండా.. కడపలో టిడిపి మహానాడు జరపడం చూస్తే జిల్లాను అవమానించడమేనని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్సిక్స్ హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. ఏడాది కావస్తున్నా ఆ హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. కడప అంటే చంద్రబాబుకు పడదన్నారు. అలాంటి కడప గడపలో మహానాడు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై కూడ దృష్టి పెట్టలేదన్నారు. మహానాడులో సూపర్సిక్స్ హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రన్న కడపలో మహానాడు ఎందుకు నిర్వహిస్తున్నాడో ప్రజలకు ఎవరికీ అర్థం కావడం లేదని తెలిపారు. పార్టీ మహానాడుకు జిల్లాలోని అధికార వ్యవస్థ అంతా అక్కడే విధులు నిర్వహించడం శోచనీయమన్నారు. కడపపై కన్న తల్లి ప్రేమ చూపించాలని, లేని పక్షంలో పిసిసి ఛీఫ్ షర్మిలా సహకారంతో పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

నాణ్యమైన అరటి మొక్కలను నాటుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రైతులు నాణ్యమైన అరటి మొక్కలను ఎంచుకొని, నాటు కోవాలని మహానంది ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ కుమార్, కొవ్వూరు అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ స్నేహలత రాణి సూచించారు. మంగళవారం మండలంలోని నంద్యాలంపల్లి గ్రామంలో వాసు దేవరెడ్డి రైతు అరటి తోటను వారు పరిశీలించారు. గత సంవత్సరం కిసాన్ అగ్రి బయోటెక్ కంపెనీ అరటి మొక్కలు 4 ఎకరాల విస్తీర్ణంలో 5 వేలు మొక్కలు నాటారు. అరటి గెలలు ఆలస్యంగా రావడం, కొన్ని చెట్లు గెలలు వేయలేదు. తోటలో చెట్లన్నీ వేరు వ్యవస్థ సరిగా లేనందున, 5వ నెల నుంచే పడిపోతున్నాయి. ఆరవ నెలలో రావలసిన పూత 9 నెలలు గడిచిన ప్పటికీ రాలేదు. మొక్కలు నాటి ఏడాది అయినా అరటి గెలలు కోతకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆ కంపెనీపై రైతు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడానికి ముందే వైరస్ వ్యాధి సోకినదా, నకిలీ మొక్కల, ఇతరత్రా కారణాలతో దిగుబడి రాకపోవడానికి కారణాలు ఉండొచ్చు అన్నారు. దీనిపై అరటి మొక్కల వేరు మూలాలను ల్యాబ్లో పరీక్షించి తదుపరి నివేదిక రాగానే కంపెనీ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఉద్యనశాఖాధికారి మల్లేశ్వరరెడ్డి వివరించారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రత్యుష, రైతులు పాల్గొన్నారు.



అరటి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

వీరపునాయునిపల్లెలో వ్యక్తి దారుణ హత్య

సంఘటనాస్థలాన్ని పరిశీలించిన డిఎస్పి వెంకటేశ్వర్లు - నిందితుల కోసం ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి - వీరపునాయునిపల్లె(వేంపల్లె)

వీరపునాయునిపల్లె గ్రామంలో అనిమెల ఆంజనేయులు (50)అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. వీరపునాయునిపల్లె మండలం అనిమెల గ్రామానికి చెందిన అనిమెల ఆంజనేయులు కొద్ది రోజులుగా వీరపునాయునిపల్లెలో నివాసం ఉంటూ సుమో బాడుగకు తిప్పుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భూముల వద్ద, ఇంటి వద్ద మృతుడు ఆంజనేయులుకు ఇతరుల మధ్య విబేధాలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం ఇంటి వద్ద నుండి మోటర్ బైకులో రోడ్డుపైకి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకొని ఆంజనేయులుపై దాడి చేసి గొంతు కోసి పరారయ్యారని మృతుడి బంధువులు తెలిపారు. విషయం తెలుసుకొన్న బంధువులు రోడ్డుపై కొన ఊపిరితో ఉన్న ఆంజనేయులును వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఆంజనేయులు ఇటీవల టిడిపి కార్యకర్తగా ఆయా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నట్లు బంధువులు పేర్కొన్నారు. హత్య కారణం కొన్ని గొడవలేనని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య కమలమ్మ, ముగ్గురు పిల్లలు, తల్లి ఉన్నారు. హత్య జరిగిన సంఘటనాస్థలాన్ని డిఎస్పి వెంకటేశ్వర్లు చేరుకుని ఆరా తీశారు. హత్యపై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయన్నారు. ఆంజనేయులు భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు.



హత్యకు గురైన ఆంజనేయులు



పాదరక్షలు పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

కుష్టు రోగులకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పట్టణ పరిధిలోని వైఎంఆర్ కాలనీలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు రోగులకు వైద్యాధికారి నల్లబెల్లి హిమబిందు, డిపిఎంఒ శివశంకరయ్య ఎంసిఆర్ పాదరక్షలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివశంకరయ్య మాట్లాడుతూ మైక్రో సెల్యులార్ రబ్బర్తో తయారు చేసిన పాదరక్షలు ఉపయోగించడం వల్ల కుష్టు గ్గోఉలకు అరికాళ్లల్లో పుండు రాకుండా, ముల్లులు కాలికి గుచ్చుకోకుండా దోహదపడతాయన్నారు. అరికాళ్లల్లో మంటలు రాకుండా నివారిస్తాయన్నారు. రోగుల పాదాలకు స్పర్శ ఉండదని జాగ్రత్తలను పాటించాలన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో 37 మంది కుష్టు రోగులకు ఎంసిఆర్ పాదరక్షలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవి సుబ్బారెడ్డి, ఆరోగ్య బోధకురాలు శోభారాణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ఉచిత సీటును కోల్పోయాను

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్



మాట్లాడుతున్న మోక్షిత

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా సమాధాన పత్రాలను దిద్దడంతో తాను ఉచిత సీటును పొందే అవకాశాన్ని కోల్పోయానని గంగిరెడ్డి మోక్షిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు ప్రెస్క్లబ్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మోక్షిత మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సోషల్ సబ్జెక్టులో 21 మార్కులు మినహా మిగతా సబ్జెక్ట్లో 80 నుండి 90 మార్కులు వరకు వచ్చాయన్నారు. సందేహం వచ్చి రీవాల్యుయేషన్కు దరఖాస్తు చేస్తే 84 మార్కులు వచ్చాయన్నారు. మొత్తం 537 మార్కులు వచ్చాయన్నారు. ఈ మార్కులతో ఐఐఐటి, మోడల్ స్కూల్, కస్తూర్బా వంటి విద్యాసంస్థల్లో ఉచిత సీటు పొందే అవకాశం ఉండేదని తెలిపారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వల్ల ఆ అవకాశాన్ని కోల్పోయానని విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా సమాధాన పత్రాలు దిగిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని, తన మార్కుల ఆధారంగా ప్రభుత్వం మంచి కళాశాలలో చేరడానికి అవకాశం కల్పించాలని మోక్షిత కోరారు.

త్వరలోనే కూలీలకు బిల్లులు చెల్లింపు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

త్వరలోనే ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు బిల్లులు చెల్లింపు జరుగుతుందని ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మండలంలోని కాంబల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు తమకు 8 వారాల నుంచి బిల్లులు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎంపీడీవో స్పందిస్తూ త్వరలోనే బిల్లులు ప్రభుత్వం వారి వ్యక్తిగత ఖాతాలకు జమ చేయనుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ డిఎస్సిని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బుధవారం మెగా మోడల్ డిఎస్సి నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మెగా మోడల్ డిఎస్సి ప్రశ్నపత్రాన్ని ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు నేతృత్వంలో తయారు చేయించామన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కడపలో వెంకటసాయి కోచింగ్ సెంటర్, యుటిఎఫ్ కార్యాలయంలో, ప్రొద్దుటూరు సృజన్ కోచింగ్ సెంటర్, బద్వేల్ గౌతమ్ జూనియర్ కాలెజి, జమ్మలమడుగు ఎస్పీ డిగ్రీ కాలేజీలో పరీక్ష కేంద్రాలు నిర్వహించనున్నామన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు 80080 87023ను సంప్రదించాలని సూచించారు. పరీక్ష కేవలం ఎస్జిటి అభ్యర్థులకు మాత్రమేనని తెలిపారు. పరీక్ష ఎంట్రీ ఫీజు రూ.50 చెల్లించాల్సి ఉందన్నారు.

ప్రభుత్వాలు ప్రజల కోసమే పనిచేయాలి

- తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం మాత్రమే పని చేయాలి తెలుగుశక్తి రాష్ట్ర అధ్యక్షుడు బివి రామ్ పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి సమక్షంలో బివి రామ్ బొబ్బిలిపులి ఆడియోను క్యాసెట్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో బొబ్బిలిపులి ఆడియోను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలను చైతన్య పరచడం కోసమే బొబ్బిలిపులి ఆడియోను విడుదల చేసినట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రజాసేవకులుగా పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సేవలు అందించాలని కోరారు. ప్రజల్లో మార్పు కోసమే తాను బొబ్బిలిపులి చైతన్యయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా లేరని తెలిపారు. అధికారుల మైండ్ సెట్ కూడా మారాలని కోరారు. అన్యాయాన్ని ప్రశ్నించడం కోసమే తాను బొబ్బిలిపులి ఆడియోను ప్రజల్లోకి తీసుకెళ్లుతున్నట్లు చెప్పారు. బొబ్బిలిపులి జైత్రయాత్రకు తాను పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తులసిరెడ్డి చెప్పారు. ఆడియో ఆవిష్కరణలో పులివెందుల ఇన్ఛార్జి ధృవకుమార్ రెడ్డి, అడ్వకేట్ ఎంవి బాలిరెడ్డి, తిరుపాల్రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, వేమరాజ, వెంకటేష్, వేమయ్య, నాగరాజు, అమర్, ఉత్తన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలకు ప్రత్యేక సేవలు

ప్రజాశక్తి - కడప అర్బన్

మహానాడుకు హాజరయ్యే ఎన్ఆర్ఐలకు ప్రత్యేక సేవలు మహానాడులో అందిస్తున్నారు. వారికి కావలసిన వసతులు, పార్కింగ్ సౌకర్యాన్ని స్థానికంగా ఉన్న ఎన్ఆర్ఐ కువైట్ విభాగం అధ్యక్షులు నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు రహమతుల్లా సమకూర్చుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, విదేశాల నుంచి వచ్చే వారికి వివిఐపి పాసులు, కారు పార్కింగ్ పాసులు అందించామన్నారు. వారు ఉండే ప్రదేశం నుంచి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉంటారని పేర్కొన్నారు. ఎపి ఎన్ఆర్ఐ చైర్మన్ రవికుమార్ వేమూరి, గల్ఫ్ అధ్యక్షులు రాధాకృష్ణారావు సారథ్యంలో తమ ఎన్ఆర్ఐ టీం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బీసీ విభాగం ఉపాధ్యక్షులు పి.విజయ్కుమార్, సీనియర్ నాయకులు శేఖర్, గోపి పాల్గొన్నారు.



మహానాడులో ఎన్ఆర్ఐలకు సేవలో రహమతుల్లా